అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

సంపుటి - 2 సంచిక - 178 శనివారం 4 అక్టోబర్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Districts




5

రెంటికి చెడ్డ రేవడిలా వర్ధన్నపేట కాంగ్రెస్ పరిస్థితి


WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103


## రష్యా వాణిజ్య మిత్రులపై ట్రంప్ పెత్తనం

భారత్ తమకు మంచి మిత్రదేశమన్న పుతిన్

అమెరికా ఒత్తిళ్లకు తలొగ్గదద్దని హితవు



2లో

## అలయ్ బలయ్ సోదరభావం పెంపొందించే వేడుక

- ప్రశంసిస్తూ రాష్ట్రపతి ముర్ము ప్రకటన



2లో



## పటిష్టంగా భారత్ ఆర్థిక వ్యవస్థ

- ఎలాంటి ఒడిదుడుకులనైనా ఎదుర్కొనే సత్తా
- కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్


**న్యూఢిల్లీ, అక్టోబర్ 3 జర్నలిస్ట్ వార్త::** ప్రపంచ ఆర్థిక వ్యవస్థ నిర్మాణాత్మక మార్పును చూస్తోందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. హఠాత్తుగా వచ్చిపడే షాక్‌లను స్వీకరిస్తున్న భారత సామర్థ్యం బలంగా ఉందన్నారు. ఎలాంటి ఒడిదుడుకులనైనా ఎదుర్కొనే సత్తా మనకు మిగతా2లో...

# కొండారెడ్డిపల్లి దసరా వేడుకల్లో సీఎం రేవంత్

- స్వాగతం పలికిన నేతలు... జమ్మి పూజలో పాల్గొన్న సీఎం



**నాగర్ కర్నూల్, అక్టోబర్ 3 జర్నలిస్ట్ వార్త::** దసరా ఉత్సవాలను సీఎం రేవంత్ రెడ్డి తన స్వగ్రామం కొండారెడ్డిపల్లిలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. నాగర్ కర్నూలు జిల్లా వంగూర్ మండలం కొండారెడ్డపల్లికి హెలికాప్టర్‌లో కుటుంబ సభ్యులతో కలిసి ఆయన చేరుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణతోపాటు గ్రామస్తులు గజమాలతో స్వాగతం పలికి.. ఆయనపై మిగతా2లో...



## పాక్ ఉగ్రవాదాన్ని ఎగదోస్తే గట్టి సమాధానం

ప్రపంచపటంలో పేరు లేకుండా చేస్తాం

ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది హెచ్చరిక


**న్యూఢిల్లీ, అక్టోబర్ 03:** ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న దాయాది దేశం పాకిస్థాన్ కు ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది శుక్రవారం నాడు దిమ్మతిరిగే వార్నింగ్ ఇచ్చారు. భారత్‌లో ఉగ్రవాదాన్ని స్పానర్స్ చేసే చర్యలను పాక్ మానుకోకుంటే ఆ దేశం ప్రపంచ పటం నుంచి కనుమరుగవుతుందని హెచ్చరించారు. భారత బలగాలు ఆపరేషన్ సిందూర్లో చూపించిన సంయమనాన్ని ప్రతిసారీ చూపించలేవని అన్నారు. ఈసారి నిర్ణయాత్మక, మిగతా2లో...

# అందరం కలిసి ఉండాలన్నదే అలయ్ బలయ్

- కులమతాలతో విడదీసి పబ్బం గడుపుకోవాలనుకుంటే కుదరదు
- ఎక్కడో ఏదో జరిగిందని ..ఇక్కడా జరుగుతుందటే పొరపాటు
- భిన్నత్వంలో ఏకత్వం మన బలం అన్న వెంకయ్య
- దత్తాత్రేయ, బండారు విజయలక్ష్మికలకు అభినందన

**హైదరాబాద్, అక్టోబర్ 3 జర్నలిస్ట్ వార్త:** వేషభాషలు వేరయినా అందరం భారతీయులమనే భావనతో కలిసి ముందుకెళ్తున్నామని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించిన 'అలయ్ బలయ్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖు లను దత్తాత్రేయ సత్కరించారు. అనంతరం పలువురు ప్రముఖులు మాట్లాడారు. తొలుత వెంకయ్యనాయుడు మాట్లాడుతూ అందరం కలిసి ఉండాలనేది అలయ్ బలయ్ ఉద్దేశమన్నారు. 20 ఏళ్లుగా బండారు దత్తాత్రేయ ఈ కార్యక్రమాన్ని మిగతా2లో...





## హైదరాబాద్ హెచ్ఐసీసీలో జిటో ఎగ్జిబిషన్ ప్రారంభం

విద్య, వ్యాపార రంగాల్లో జైనుల కీలకపాత్ర

కీలక వ్యాఖ్యలు చేసిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్

**హైదరాబాద్, అక్టోబర్ 3 జర్నలిస్ట్ వార్త:**విద్య, వ్యాపార రంగాల్లో జైన సమాజం పాత్రను కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ప్రశంసించారు. హైదరాబాద్ హెచ్ఐసీసీలో జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (జీటో) కనెక్ట్ 2025 ఎగ్జిబిషన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ ఎగ్జిబిషన్ మూడు రోజులపాటు నిర్వహించనున్నారు. రాజ్‌నాథ్‌సింగ్ మాట్లాడుతూ.. ప్రకృతి వనరులు సంక్షోభంలో మిగతా2లో...

## కరూర్ తొక్కిసలాట ఘటనపై సిట్

తమిళనాడు నార్త్ జోన్ ఐజీ అస్రాగార్గ్ నేతృత్వం

రాష్ట్ర, జాతీయ హైవేలపై రాజకీయ పార్టీల సభల నిషేధం

మద్రాస్ హైకోర్టు కీలక ఆదేశాలు



**చెన్నై,అక్టోబర్ 3 జర్నలిస్ట్ వార్త:** తమిళనాడు లోని కరూర్ లో సెప్టెంబర్ 27న జరిగిన తొక్కిసలాటలో 41మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనపై ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటుకు మద్రాసు హైకోర్టు శుక్రవారం నాడు ఆదేశించింది. ప్రామాణిక కార్యాచరణ విధానాలు రూపొందించేంత వరకూ రాష్ట్ర, జాతీయ హైవేల వెంబడి రాజకీయ పార్టీల ర్యాలీలపై తాత్కాలిక నిషేధం విధించింది. విజయ్ మిగతా2లో...

## 103 మంది మావోయిస్టులు లొంగుబాటు



2లో

## తెలంగాణలో ఆర్థిక విధ్వంసం

జిఎస్టీ వసూళ్లే ఇందుకు నిదర్శనం

కాంగ్రెస్ పాలనపై కెటిఆర్ విమర్శలు



**హైదరాబాద్, అక్టోబర్ 3 జర్నలిస్ట్ వార్త:**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఆర్థిక వ్యవస్థ సంపూర్ణ విధ్వంసానికి గురైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. తాజాగా, సెప్టెంబర్ నెలలో వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్ల వృద్ధి రేటులో తెలంగాణ దేశంలోనే అట్టడుగున ఉండటం దారుణమని

## మారుతున్న కాలనుగుణంగా కొత్త చట్టాలు

- కీలకం కానున్న రానున్న మూడేళ్లు
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి




**హైదరాబాద్, అక్టోబర్ 3 జర్నలిస్ట్ వార్త:** మారుతున్న సమాజానికి అనుగుణంగా చట్టాలు తీసుకుని వచ్చే ఆలోచనలో ప్రధాని మోడీ ఉన్నారని, పాతచట్టాలకు పాతరేయాల్సి ఉందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఇంకా బ్రిటిష్ కాలం నాటి చట్టాలు కొనసాగడం దురదృష్టకరమన్నారు. కేంద్ర ప్రభుత్వానికి వచ్చే మూడేళ్లు చాలా కీలకమని

# రష్యా వాణిజ్య మిత్రులపై ట్రంప్ పెత్తనం

**మాస్కో, అక్టోబర్ 03:**రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందున భారత్‌పై ట్రంప్ భారీ సుంకాలతో విరుచుకుపడిన సంగతి తెలిసిందే. దీనిపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ స్పందిస్తూ ట్రంప్ విధానాలను తీవ్రంగా ఖండించారు. బయటి దేశాల ఒత్తిడికి భారత్ తలొగ్గకూడదని చెప్పారు. గురువారం దక్షిణ సోచిలోని మీడియాతో పుతిన్ మాట్లాడారు. మాస్కోతో ఇంధన వాణిజ్యాన్ని తగ్గించుకోవాలని ఇతర దేశాలపై ట్రంప్ చేస్తున్న ఒత్తిడిని పుతిన్ తప్పుబట్టారు. ఈ చర్య వల్ల వాషింగ్టన్‌కే ఎదురుదెబ్బ తగులు తుందని హెచ్చరించారు. రష్యా వాణిజ్య భాగస్వాములపై అధిక సుంకాలు విధిస్తే.. అది ప్రపంచంలోని ఇంధన ధరలపై ప్రభావం పడుతుందన్నారు. యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను ఎక్కువగా పెంచేలా చేస్తుందని.. దాంతో అగ్రరాజ్య ఆర్థిక వ్యవస్థ నెమ్మదిస్తుందని హెచ్చరించారు. ఈసందర్భంగా డిసెంబరులో భారత్ లో పర్యటించనున్న విషయాన్ని పుతిన్ వెల్లడించారు. ప్రధాని మోదీతో తనకు మంచి స్నేహబంధం ఉందని చెప్పారు. ఇక, అమెరికా విధించిన శిక్షాత్మక సుంకాల నేపథ్యంలో భారత్ ఎదుర్కొంటున్న నష్టాలను రష్యా నుంచి ముడిచమురు దిగుమతులు సమతుల్యం చేస్తాయన్నారు. వాణిజ్య ఇబ్బందులను తొలగించేందుకు తాము చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. భారత్‌తో ఏఐ భాగస్వామ్యానికి మద్దతిస్తున్నట్లు తెలిపారు. ఆ దేశం నుంచి మరిన్ని వ్యవసాయ, ఔషధ ఉత్పత్తులు కొనుగోలు చేస్తామన్నారు. ఈసందర్భంగా అమెరికన్ మార్కెట్‌కు తాము పెద్ద మొత్తంలో యురేనియంను సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఉక్రెయిన్‌పై యుద్ధం చేస్తున్న రష్యాను ఓ పేపర్ టైగర్ అంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై కూడా పుతిన్ స్పందించారు. 'యూరప్‌లో పెరుగుతున్న రక్షణాత్మక చర్యలను తాము నిశితంగా గమనిస్తున్నామన్నారు. రష్యా ఉక్రెయిన్‌తోనే కాకుండా మొత్తం నాటో కూటమితోనే యుద్ధం చేస్తోందన్నారు. అయినా తమను కొందరు కాగితపు పులిగా పేర్కొంటున్నారు. మరి నాటో ఏంటని ట్రంప్‌నకు కౌంటర్ ఇచ్చారు.

## అలయ్ బలయ్ సోదరభావం పెంపొందించే వేడుక

**/న్యూఢిల్లీ, హైదరాబాద్, అక్టోబర్ 3 జర్నలిస్ట్ వార్త:** హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఏటా నిర్వహిస్తున్న అలయ్ బలయ్ కార్యక్రమాన్ని రాష్ట్రపతి ద్రౌపదీముర్ము ప్రశంసించారు. సోదరభావాన్ని పెంపొందించే వేడుక 'అలయ్ బలయ్' అని రాష్ట్రపతి ద్రౌపదీముర్ము అన్నారు. హైదరాబాద్‌లో నేడు ఈ పండుగ ఎంతో ఉత్సాహంగా నిర్వహించనున్నారని తెలిసి సంతోషించానని పేర్కొన్నారు. హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఏటా అలయ్ బలయ్ నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. తెలంగాణ ప్రజలకు అభినందనలు తెలుపుతూ రాష్ట్రపతి సందేశమిచ్చారు. తెలంగాణ ఆచారాలను పునరుజ్జీవింప జేయడానికి బండారు దత్తాత్రేయ అలయ్ బలయ్ పండుగను ప్రారంభించారు. ఇది సోదరభావాన్ని పెంపొందించే వార్షిక సాంస్కృతిక ఉత్సవం. అన్నివర్గాల ప్రజలను ఒక్కచోట చేర్చి తెలంగాణకు చెందిన గొప్ప సంస్కృతిని ప్రదర్శిస్తోంది. ప్రజల్లో ఐక్యత, సమాజ విలువలను వ్యాప్తి చేసేందుకు ఓ సామాజిక సమావేశంగా ఇది ఉపయోగపడుతోంది. అలయ్ బలయ్ వేడుకలు ఘనంగా జరగాలని కోరుకుంటున్నానని రాష్ట్రపతి పేర్కొన్నారు.

# పటిష్టంగా భారత్ ఆర్థిక వ్యవస్థ

(మొదటి పేజీ తరువాయి)

ఉందన్నారు. శుక్రవారం దిల్లీలో కౌటిల్య ఎకనామిక్ కాన్‌క్లేవ్ 2025లో ఆమె పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ ఆర్థిక, ఇంధన అసమతుల్యతను ఎదుర్కోవడం కూడా దేశాల ముందున్న కర్తవ్యం అని పేర్కొన్నారు. 'భౌగోళిక రాజకీయ సంఘర్షణలు తీవ్రమవుతున్నాయి. ఆంక్షలు, సుంకాలు, విభేదాలు ప్రపంచ సరఫరా గొలుసులను దెబ్బ తీస్తున్నాయి. ఇవి భారత్‌కు కూడా దెబ్బే. కానీ, వీటన్నింటినీ బలంగా ఎదుర్కొనే సామర్థ్యం మనకు ఉందని నిర్మల అన్నారు. మన ఆర్థిక పరపతి కూడా అభివృద్ధి చెందుతోంది. యుద్ధాలు, వ్యూహాత్మక పోటీలు, సంఘర్షణ సరిహద్దులను తిరిగి రాస్తున్నాయి. గతంలో బలమైన సంబంధాలు పరీక్షలు ఎదుర్కొంటున్నాయి, కొత్త సంకీర్ణాలు ఉద్భవిస్తున్నాయి. అయితే, మనం ఎదుర్కొంటున్నది తాత్కాలిక అంతరాయం మాత్రమే కాదు.. నిర్మాణాత్మక మార్పులు' అని ఆమె అన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ నిలకడగా ఉందని, స్థిరంగా వృద్ధి చెందుతూనే ఉందని నిర్మలా సీతారామన్ తెలిపారు. యాదృచ్ఛికంగా భారత్ ఈ స్థాయికి రాలేదని, అనేక శక్తిమంతమైన సంస్కరణల ద్వారా వచ్చిందన్నారు. ఇందుకు అనేక విధాలుగా కసరత్తు చేసిందన్నారు. భారత్ ఆర్థిక పురోగతి కారణంగానే గట్టిగా నిలబడగలుగుతోందన్నారు.

# పాక్ ఉగ్రవాదాన్ని ఎగదోస్తే గట్టి సమాధానం

(మొదటి పేజీ తరువాయి)

అత్యంత శక్తివంతమైన సమాధానం ఇస్తుందని చెప్పారు. 'ఆపరేషన్ సిందూర్ 1.0లో చూపిన సంయమనాన్ని ఈసారి చూపించం. ప్రపంచ పటంలో ఉండాలనుకుంటోందో, లేదో తేల్చుకునేలా ఈసారి పాకిస్థాన్‌కు గట్టి సమాధానం ఉంటుంది. ప్రపంచ పటంలో పాక్ ఉండదలిస్తే మాత్రం ఉగ్రవాదాన్ని స్పాన్సర్ చేయడం ఆపితీరాలి' అని జనరల్ ద్వివేది అన్నారు. బికనీర్ మిలట్రీ స్టేషన్‌తో సహా పలు ఫార్వార్డ్ ఏరియాల్లో శుక్రవారం నాడు ఉపేంద్ర ద్వివేది పర్యటించారు. బలగాల సన్నద్ధతను అంచనా వేసేందుకు ఆయన ఈ పర్యటన చేపట్టారు. మిలట్రీ సీనియర్ అధికారులు, వెటరన్స్, సివిల్ డిగ్నటరీలతో ఆయన సమావేశం అయ్యారు. ఆధునికీకరణ, యుద్ధ సన్నాహకాలు, అడ్వాన్సింగ్ టెక్నలాజికల్ సామర్థ్యాలు, ఆపరేషనల్ ఎక్స్‌లెన్స్‌కు ఆర్మీ కృతనిశ్చయంతో ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# కరూర్ తొక్కిసలాట ఘటనపై సిట్

(మొదటి పేజీ తరువాయి)

ర్యాలీలో తొక్కిసలాటపై సీబీఐ దర్యాప్తు కోరుతూ భారతీయ జనతా పార్టీ నేత ఉమా ఆనందన్ వేసిన పిటిషన్‌ను కోర్టు తోసిపుచ్చింది. టీవీకే నేతలు ముందస్తు బెయిలు కోరుతూ దాఖలు చేసిన పిటిషన్లపై ఆదేశాలను జస్టిస్ సెంథిల్ కుమార్ రిజర్వ్ చేశారు. స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొజీజర్లు ఖరారు చేసేంతవరకూ రాష్ట్ర, జాతీయ హైవేలపై రాజకీయ పార్టీలు ఎలాంటి బహిరంగ సభలు, కార్యక్రమాలు నిర్వహించకుండా హైకోర్టు తాత్కాలిక నిషేధం విధించింది. కరూర్ తొక్కిసలాటపై సీబీఐ దర్యాప్తు కోరుతూ బీజేపీ నేత వేసిన పిటిషన్‌ను కోర్టు తోసిపుచ్చింది. మధురై హైకోర్టు బెంచ్‌ను ఆశ్రయించాలని సూచించింది. తమిళనాడు నార్త్ జోన్ ఐజీ అస్రాగార్గ్ నేతృత్వంలో సిట్ దర్యాప్తునకు హైకోర్టు ఆదేశాలిచ్చింది. నమక్కల్ ఎస్పీ కూడా ఇందులో ఉంటారు. ఈ ఘటనకు సంబంధించిన అన్ని డాక్యుమెంట్లను తక్షణం సిట్‌కు అప్పగించాలని ఆదేశించింది హైకోర్టు. టీవీకే ప్రధాన కార్యదర్శి బుస్సీ ఆనంద్, జాయింట్ సెక్రటరీ సీటీఆర్ నిర్మల్ కుమార్ వేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పైనా తీర్పును కోర్టు రిజర్వ్ చేసింది. నేపాల్‌లో జరిగిన తరహాలో రివల్యూషన్‌ను తమ పార్టీ తీసుకురానున్నట్టు పేర్కొంటూ టీవీకే నేత ఆధవ్ అర్జున్ చేసిన ట్వీట్‌పై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆయనపై దాఖలు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించింది. తన ట్వీట్‌ను ఆధవ్ అర్జున్ ఆ తర్వాత తొలగించారు.

# 103 మంది మావోయిస్టులు లొంగుబాటు

**చత్తీస్‌గఢ్: హైదరాబాద్, అక్టోబర్ 3 జర్నలిస్ట్ వార్త:** గాంధీజయంతి రోజున చత్తీస్‌గఢ్ రాష్ట్రంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. సుమారు 103 మంది మావోయిస్టులు ఆయుధాలు వదలి జనజీవన స్రవంతిలో కలిసిపోయారు. రాష్ట్రప్రభుత్వం ఆదేశాలతో బీజాపూర్ జిల్లాలోని పోలీసు, పారామిలటరీ అధికారుల సమక్షంలో ఏర్పాటు చేసిన పూనా మర్గం అనే కార్యక్రమంలో భాగంగా వీరంతా తమ ఆయుధాలను పోలీసులకు సమర్పించి లొంగిపోయారు. ఈ పూనా మార్గం అనే కార్యక్రమం కింద తొంగిపోయిన మావోయిస్టుకు ప్రభుత్వం తక్షణ సహాయం అందజేసి వారు కొత్త జీవితం సాగించేందుకు దోహదపడుతోంది. ఈ కార్యక్రమం కింద ప్రస్తుతం లొంగిపోయిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం తక్షణ సాయంగా కింద రూ.50,000 చెక్కును అందించింది. అయితే ప్రస్తుతం లొంగిపోయిన వారిలో సుమారు 90 మందికిపై రూ. రూ.1.06 కోట్ల రివార్డు ఉన్నట్టు తెలుస్తోంది. వీరిలో చాలా మంది మావోయిస్టు సిద్ధాంతాలపై నమ్మకం కోల్పోయి, సంస్థలో అంతర్గత విభేదాలు, ప్రశాంతమైన జీవితం గడపాలనే ఉద్దేశంతోనే లొంగిపోయినట్టు అధికారులు తెలిపారు.

# అందరం కలసి ఉండాలన్నదే అలయ్ బలయ్

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహిస్తున్నారని కొనియాడారు. కొందరు కులం, మతం, వర్ణం, వర్గం, జాతి పేరుతో ప్రజల్ని చీల్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మన దేశంలో అలాంటి ఆశలు పెట్టుకున్నవారు నిరాశ చెందక తప్పదని చెప్పారు. చిన్నచిన్న విభేదాలు వచ్చినా భారతీయులం అనే భావనతో అందరూ కలిసి వెళ్తుంటారన్నారు. ఈ కార్యక్రమంతో ఐక్యతా సందేశాన్ని అందించడం ముదావహమని పేర్కొంటూ దత్తాత్రేయ, విజయ లక్ష్మిలకు వెంకయ్యనాయుడు అభినందనలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలతో మన సంస్కృతి, సంప్రదాయాలు ప్రజలకు తెలుస్తాయని సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. అందర్నీ ఒక్కచోట చేర్చి ఐక్యత తెచ్చేందుకు ఉపయోగపడుతుందన్నారు. సంప్రదాయాలకు అనుగుణంగా అలయ్ బలయ్ నిర్వహిస్తున్న దత్తాత్రేయ, విజయలక్ష్మిలకు ఆయన అభినందనలు తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ దత్తాత్రేయ అజాత శత్రువని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన్ను ప్రేమిస్తారని.. అందుకే పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున ఇక్కడికి వచ్చారని చెప్పారు. ప్రముఖ సినీనటుడు నాగార్జున మాట్లాడుతూ ఇలాంటి సత్కారం తనకు మొదటిసారి అని.. చాలా కొత్తగా ఉందని చెప్పారు. దత్తాత్రేయకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. మనమంతా కలసి ఉన్నామని చెప్పడంతో పాటు ఒకరికి ఒకరమన్న ధైర్యం కల్పించిందన్నారు. 2005 నుంచి ఇప్పటి వరకు 20 ఏళ్లుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా జరుగుతున్న ఈ కార్యక్రమం తమకెంతో కాన్ఫిడెన్స్ ఇస్తుందన్నారు. దత్తాత్రేయతో తనకు ఎప్పటినుంచో పరిచయం ఉందని.. దీనికి ఆహ్వానించడం ఎంతో ఆనందంగా ఉందని నాగార్జున చెప్పారు. ప్రముఖ హాస్య నటుడు బ్రహ్మానందం మాట్లాడుతూ అలయ్ బలయ్ అంటే హృదయపూర్వకంగా ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ప్రేమను పంచుకోవడమని చెప్పారు. శాంతి, ప్రేమ కరవైపోతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి పరస్పరం గౌరవించుకోవడం అవసరమన్నారు. శ్రీరాముడి కాలం నుంచి నేటి వరకు ఇది కొనసాగుతోందన్నారు.

# కొండారెడ్డిపల్లి దసరా వేడుకల్లో సిఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

పూల వర్షం కురిపించారు. అనంతరం ఆ గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో స్వామివారిని దర్శించుకుని సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ఆలయ పూజారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆ తర్వాత తన నివాసానికి రేవంత్ రెడ్డి చేరుకున్నారు. సాయంత్రం గ్రామంలోని దసరా ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. స్థానిక కట్టమైసమ్మ దేవాలయంలో ఆయన పూజలు చేశారు. అనంతరం గ్రామస్తులతో కలిసి జమ్మిచెట్టు వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. మరోవైపు స్వగ్రామంలో దసరా ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొంటున్నారని సమాచారం అందడంతో .. ఆ పరిసర గ్రామాల ప్రజలంతా కొండారెడ్డిపల్లెకు భారీగా తరలివచ్చారు. దీంతో ఆ గ్రామం జనసంద్రంగా మారింది. మరోవైపు సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో కొండారెడ్డిపల్లెలో భారీగా పోలీసులు మోహరించారు. దసరా వేడుకల్లో భాగంగా కుటుంబ సభ్యులతో కలిసి జమ్మి పూజ కార్యక్రమంలో సిఎం రేవంత్ పాల్గొన్నారు. కొండారెడ్డిపల్లిలో కుటుంబసభ్యులతో కలిసి కోట మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన సీఎం. ÷రిళిట మైసమ్మ అమ్మవారి దర్శనం అనంతరం దసరా వేడుకల్లో భాగంగా జమ్మిచెట్టు పూజా కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు పాల్గొన్నారు.

# హైదరాబాద్ హెచ్ఐసీసీలో జిటో ఎగ్జిబిషన్ ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న ఈ రోజుల్లో జైన తత్వం నియంత్రణ మార్గాన్ని చూపిస్తుందన్నారు. ఆధ్యాత్మికత, వ్యాపార రంగం, విద్య, సంస్కృతి కలిసి జైన సమాజం గరిష్ఠ స్థాయిలో ఎదగడానికి ఈ జీటో కనెక్ట్ వేదికగా మారిందన్నారు. ప్రపంచానికి ప్రేరణగా వాణిజ్యం, సాంస్కృతిక భావం, ఆధ్యాత్మికత, సమాజ సేవ లక్ష్యాలను కలిపి రూపొందించిన ఒక సమగ్ర ఈవెంట్‌గా ఆయన అభివర్ణించారు. మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. విలువలతో కూడిన వృద్ధికి చిరునామాగా తెలంగాణ దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా మారిందన్నారు. పారిశ్రామికాభివృద్ధికి అత్యంత అనుకూలంగా ఉన్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని పారిశ్రామిక వేత్తలను కోరారు. ఒకప్పుడు పారిశ్రామిక వేత్తలు ప్రభుత్వాలిచ్చే రాయితీలు, ప్రోత్సాహకాలను చూసే పెట్టుబడులు పెట్టేవారన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఇప్పుడు వారి ఆలోచన తీరు కూడా మారిందన్నారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే నిర్ణయం తీసుకుంటారన్నారు. ఈ కార్యక్రమానికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, యోగా గురువు రాందేవ్ బాబా తదితరులు హాజరయ్యారు. అంతకుముందు బేగంపేట ఎయిర్‌పోర్టుకు చేరుకున్న రాజ్‌నాథ్ సింగ్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్,రామచంద్రారవు తదితరులు స్వాగతం పలికారు.


# మారుతున్న కాలనుగుణంగా కొత్త చట్టాలు

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రతి శాఖ అనేక సంస్కరణలు తీసుకువస్తోందని చెప్పుకొచ్చారు. కొత్త సమస్యలు వచ్చే అవకాశం ఉందని... వాటిని సమర్థవంతంగా ఎదుర్కోవాలని సూచించారు. బ్రిటిష్ చట్టాలు ఇప్పటికీ అమలు అవుతున్నాయని తెలిపారు. వర్తమాన ప్రజల ఆలోచనలకు అనుగుణంగా చట్టాలు తేవాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆలోచిస్తున్నారని చెప్పుకొచ్చారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బీజేపీ స్టేట్ ఆఫీస్‌లో ఆ పార్టీ స్టేట్ లీగల్ సెల్ సమావేశం జరిగింది. ముఖ్య అతిథులుగా కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో బీజేపీ తెలంగాణ చీఫ్ రాంచందర్ రావు, ఎంపీలు కె.లక్ష్మణ్, రఘునందన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడారు. అర్జున్ రామ్ మేఘవాల్ ఐఏఎస్‌గా ఉన్నప్పటికీ రాజీనామా చేసి కేంద్ర మంత్రి స్థాయికి ఎదిగారని ప్రశంసించారు. బీజేపీ శ్రేణులు కేంద్ర ప్రభుత్వ ఇమేజ్ పెంచే ప్రయత్నం చేయాలని దిశానిర్దేశం చేశారు. కేంద్రం పాలసీలకు అనుగుణంగా కోర్టుల్లో మనం వాదిస్తామనేది చాలా కీలకమని తెలిపారు. రానున్న మూడేళ్లు మోదీ ప్రభుత్వానికి చాలా కీలకమని ఉద్ఘాటించారు. అందుకు ప్రత్యేకమైన శిక్షణ తరగతులు నిర్వహించాలని మార్గనిర్దేశంచేశారు. కేంద్ర ప్రభుత్వ స్టాండ్ బలంగా వినిపించేందుకు ఎఫర్ట్ పెట్టాలని సూచించారు. తెలంగాణలో అధికారంలోకి బీజేపీ రావాలంటే అందరం కలసికట్టుగా పని చేయాలని కిషన్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. కాలం చెల్లిన చట్టాలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ రద్దు చేశారని బీజేపీ ఎంపీ కె.లక్ష్మణ్ తెలిపారు. దేశాన్ని ఆర్థికంగా విచ్ఛిన్నం చేసేందుకు ఇతర దేశాలు కుట్రలు పన్నుతున్నాయని విమర్శించారు. ప్రధాని మోదీ విజనరీ లీడర్ కాబట్టి వేగంగా స్పందిస్తున్నారని చెప్పుకొచ్చారు. జీఎస్టీ తగ్గింపుతో దీపావళి వెలుగులను పేదల ఇళ్లల్లో మోదీ నింపుతున్నారని వివరించారు. అగ్రదేశాలు అడ్డగోలు టారిఫ్‌లతో భారతదేశాన్ని ఉక్కిరిబిక్కిరి చేయాలని చూస్తున్నాయని ధ్వజమెత్తారు. ఇండియా ఎదుగుదలను చాలా దేశాలు జీర్ణించుకోలేక పోతున్నాయని ÷ర్ అయ్యారు. స్వదేశీ వస్తువుల వినియోగించడం ద్వారా.. భారతదేశ ఆదాయం ఇతర దేశాలకు వెళ్లకుండా ఉంటుందని వెల్లడించారు. దీని ద్వారా పెట్టుబడులు పెరుగుతాయని... ఇతరులకు ఉపాధి కలుగుతోందని ఎంపీ లక్ష్మణ్ పేర్కొన్నారు. ప్రజలకు త్వరితగతిన న్యాయం దక్కాలని గత చట్టాలను రద్దు చేసి.. భారత న్యాయ సంహిత చట్టాలను మోదీ సర్కార్ తెచ్చిందని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు తెలిపారు. హైదరాబాద్ నడి రోడ్డుపై గతంలో ఓ న్యాయవాది దంపతులను నరికి చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కేసు వేసిన వాళ్లను వెనక్కి తీసుకోకపోతే హత్య చేశారని చెప్పుకొచ్చారు. ఈ కేసులో సీబీఐ దర్యాప్తు ప్రస్తుతం జరుగుతోందని వివరించారు. న్యాయవాదులకు భద్రత కల్పించే చట్టాలు దేశంలో రావాలని రాంచందర్ రావు ఆకాంక్షించారు.

# మద్యం విక్రయాలకు దసరా కిక్కు

**● పండగతో భారీగా అమ్మకాలు**



**హైదరాబాద్, అక్టోబర్ 3 జర్నలిస్ట్ వార్త::** తెలంగాణలో మద్యం విక్రయాలు భారీగా పెరిగాయి. దసరా కిక్కు ఇచ్చింది. అక్టోబర్ 2న దసరా రావడంతో ముందస్తుగానే 30, 1 తేదీల్లో భారగా మద్యం విక్రాయలు జరిగాయి. ఈ ఏడాది సెప్టెంబరులోనే రూ.3,046 కోట్ల మేర మద్యం అమ్మకాలు జరిగాయని ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఈ ఏడాది సెప్టెంబరు 29న రూ.278 కోట్లు, 30న రూ.333 కోట్లు, అక్టోబర్ 1న రూ.86.23 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. గతేడాదితో పోలిస్తే ఈ 3 రోజుల్లోనే 60 నుంచి 80శాతం వరకు అమ్మకాలు పెరిగాయి. ఈ ఏడాది ఇప్పటి వరకు.. రాష్ట్ర వ్యాప్తంగా 29.92 లక్షల కేసుల లిక్కర్, 36.46 లక్షల కేసుల బీర్లు విక్రయించారు. గతేడాదితో పోలిస్తే 7శాతానికిపైగా మద్యం విక్రయాలు పెరిగాయి. మద్యం సేల్స్ పెరగడంతో ఎక్సైజ్ శాఖకు రాబడి పెరిగింది.

# తెలంగాణలో ఆర్థిక విధ్వంసం

(మొదటి పేజీ తరువాయి)

కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఆర్థిక విధ్వంసానికి సంబంధించిన మరో స్పష్టమైన సూచిక ఇదేనని ఆయన పేర్కొన్నారు. సరిగ్గా రెండేళ్ల క్రితం, కేసీఆర్ సమర్థ పాలనలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిచిందని ఆయన గుర్తు చేశారు. జీఎస్టీ వృద్ధిలో ఈ పతనం, రేవంత్ రెడ్డి పరిపాలనలో రాష్ట్ర ఆర్థికవ్యవస్థ ఎంత విధ్వంసం పాలయ్యిందో చెప్పే ఒక నిదర్శనమని కేటీఆర్ ధ్వజమెత్తారు. గత బీఆర్ఎస్ హయాంలో వ్యవసాయం నుండి ఐటీ వరకూ అన్ని రంగాలకు రాష్ట్ర ప్రభుత్వం గట్టి దన్ను ఇవ్వడంతో ఆర్థికవ్యవస్థ పరుగులు తీసి, రికార్డులు తిరగరాసిందని కేటీఆర్ తెలిపారు. కానీ, నేడు కాంగ్రెస్ పాలనలో, పండుగ వచ్చినా, పబ్బం వచ్చినా కూడా అన్ని రంగాలూ నేలచూపులే చూస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయం నుండి రియల్ ఎస్టేట్ వరకూ అన్ని రంగాల్లోనూ దైన్యమే తాండవిస్తోందని మండిపడ్డారు. అరాచకత్వం, అవినీతి, అనుభవలేమి కలగలసిన రేవంత్ పాలనలో తెలంగాణ ఆర్థిక విధ్వంసానికి గురవుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విధ్వంసాన్ని వెంటనే ఆపడానికి చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు.

# బాపూఘాట్ వద్ద గాంధీ జయంతి వేడుకలు

**- నివళి అర్పించిన గవర్నర్, సిఎం తదితరులు**

**హైదరాబాద్, అక్టోబర్ 3 జర్నలిస్ట్ వార్త:** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా హైదరాబాద్ లంగర్ హౌస్ లోని బాపూఘాట్ వద్ద గవర్నర్ జిష్ణు దేవ్ వర్మతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. బాపూఘాట్ వద్ద నివాళులు అర్పించిన వారిలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, తదితరులు ఉన్నారు. బాపూఘాట్ వద్ద సర్వమత ప్రార్థనల్లో గవర్నర్ పాల్గొన్నారు. దసరా రోజు కూడా కావడంతో గవర్నర్ తదితరులు పాల్గొని శుభకాంక్షలు తెలిపారు.

# అందుబాటులోకి ఫలక్‌నుమా ఆర్‌వోబి

**- మేయర్‌తో కలసి ప్రారంభించిన మంత్రి పొన్నం**

**హైదరాబాద్, అక్టోబర్ 3 జర్నలిస్ట్ వార్త:** హైదరాబాద్ నగరంలో మరో వంతెన అందుబాటులోకి వచ్చింది. ఫలక్‌నుమా ఆర్వోబీని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. రూ. 52.03 కోట్లతో ఫలక్‌నుమా ఆర్వోబీని ప్రభుత్వం నిర్మించింది. కార్యక్రమంలో ఎంపీ అసదుద్దీన్, మేయర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. చాంద్రాయణగుట్ట నియోజకవర్గంలో, హైదరాబాద్‌లోని పాతబస్తీ వాసుల ట్రాఫిక్ కష్టాలను తీరుస్తూ ఫలక్‌నుమా రోడ్ ఓవర్ బ్రిడ్జి అందుబాటులోకి వచ్చింది. ఫలక్‌నుమా రైల్వే ట్రాక్‌పై ఇదివరకు ఉన్న పాత బ్రిడ్జి ఇరుకుగా మారడం, దానిపై ట్రాఫిక్ రద్దీ విపరీతంగా పెరగడంతో జీహెచ్ఎంసీ దీనికి సమాంతరంగా కొత్తగా మరో బ్రిడ్జిని నిర్మించింది. రూ. 52 కోట్ల 3 లక్షల వ్యయంతో, 360 మీటర్ల పొడవుతో రెండు లైన్లుగా ఈ కొత్త రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తయింది. మొదట నిర్మించిన ఆర్ఓబీ కేవలం రెండు లైన్లు మాత్రమే ఉండడంతో ఏర్పడే ట్రాఫిక్ జామ్‌లను తగ్గించేందుకు బల్దియా ఈ రెండు కొత్త లైన్లను నిర్మించింది. ఈ బ్రిడ్జిని ప్రారంభించడంతో, కొంతకాలంగా ఫలక్‌నుమా నుంచి చాంద్రాయణ గుట్టతో సహా ఇతర ప్రాంతాలకు వెళ్లే పాతబస్తీ ప్రయాణికులకు ఊరట లభించింది. ఫలక్‌నుమా కరెంట్ ఆఫీస్ నుంచి కొత్తగా అందుబాటులోకి వచ్చిన ఈ రోడ్ ఓవర్ బ్రిడ్జి వల్ల చాంద్రాయణ గుట్ట జంక్షన్ నుంచి ఫలక్ నుమా బస్ డిపో వరకు ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గే అవకాశం ఉంది.

అనుక్షణం ప్రజల పక్షం RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక
శనివారం 4 అక్టోబర్ 2025

# శ్రీ రాజేశ్వరి దేవి అవతారంలో దుర్గాదేవి

**.మొక్కలు చెల్లించుకున్న, మాజీ వైస్ ఎంపీపీ దంపతులు -.ఘనంగా దుర్గాదేవి అమ్మవారి ఊరేగింపు**





**స్టేషన్ ఘన్పూర్/అక్టోబర్3 (జర్నలిస్ట్ వార్త) :** మండలంలోని తాటికొండ గ్రామంలో గల శ్రీ కనకదుర్గా దేవి అమ్మవారి దేవాలయంలో శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవముల సందర్భంగా పదవ రోజు బుధవారం రోజున శ్రీ మహిషాసుర మర్దిని దేవి అవతరంలో దుర్గా దేవి అమ్మవారు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి పంచామృత అభిషేకం, నిత్యహోమం, నిత్య పూర్ణాహుతి, కుంకు మార్చన,తదితరపూజలు అర్చకుడు జీడికంటి వరుణాచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి, మాజీ సర్పంచ్ చల్లా ఉమా సుధీర్ రెడ్డి అమ్మవారి దగ్గర మొక్కులు చెల్లించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి, మాజీ సర్పంచ్ చల్లా ఉమా సుధీర్ రెడ్డిలను ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు ఘనంగా సన్మానించారు. ప్రత్యేక పూజల అనంతరం తీర్థప్రసాద వితరణ నిర్వహించారు. సాయంత్రం దుర్గామాత దేవాలయం వద్ద అర్చకుడు మహిళలతో కుంకుమ పూజ చేయించారు. అనంతరం పూర్ణాహుతి కార్యక్రమం, జమ్మి పూజ నిర్వహించి అమ్మవారిని ప్రధాన వీధులగుండా డప్పు చప్పులతో ఊరేగింపు నిర్వహించారు.ఈకార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై శ్రీదుర్గాదేవి అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు.ఈకార్యక్రమంలో అర్చకుడు జీడికంటి వరుణాచార్యులు,దేవలయధర్మకర్తల మండలి సభ్యులు, భవాని మాల దీక్ష తీసుకున్న సభ్యులు పండుగ రాజేశ్వర్, పండగ బుచ్చయ్య, పండుగ కనకయ్య, పర్శ రాజు,పండుగ రవి, పండుగ సత్తయ్య, పండుగ గణేష్, కుంట రమేష్,శ్రీపతి రాజు, మారపాక నాగరాజు,శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ పండుగ భద్రయ్య, భక్తులు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విజయదశమి ఉత్సవాలు





**స్టేషన్ ఘన్పూర్/అక్టోబర్3 (జర్నలిస్ట్ వార్త):** స్టేషన్ ఘన్పూర్ పట్టణ కేంద్రంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని తాటికొండ గ్రామంలో నిర్వహించిన దసరా ఉత్సవాలకు మాజీ సర్పంచ్ చల్ల ఉమా సుధీర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి, శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ పండుగ భద్రయ్య, వివిధ పార్టీల నాయకులు, ప్రజలు హాజరై అర్చకుడు జీడికంటి వరుణాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని జమ్మి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సద్దుల బతుకమ్మ సందర్భంగా నిర్వహించిన బతుకమ్మపోటీలలో విజేతలైన వారికి మాజీ వైస్ ఎంపీపీ చల్ల సుధీర్ రెడ్డి బహుమతులు అందజేశారు.మండలంలోని అన్ని గ్రామాల ప్రజలందరూ దసరాపండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకునేలా సీఐ వేణు ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు. ఎలాంటిగొడవలు లేకుండా ప్రశాంత వాతావరణంలో దసరా ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించారు.అదేవిధంగా మండల కేంద్రం లోని పోలీస్ స్టేషన్లో విజయదశమి సందర్భంగా ఆయుధ పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీఐ వేణు,ఎస్ఐ లు వినయ్ కుమార్, రమేష్,పిట్ట రాజేష్, మనీషా, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ధర్మసాగర్‌లో తొలిసారి వైభవంగా రావణ దహనం

**హనుమకొండ బ్యూరో/ అక్టోబర్3(జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో తొలిసారి దసరా ఉత్సవాల భాగంగా ఏర్పాటు చేసిన రావణ వధ కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే, మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

భారీ ఎత్తున సిద్ధం చేసిన రావణాసురుని ప్రతిమను సాయంత్రం భక్తి, ఉత్సాహ వాతావరణంలో దహనం చేశారు. ఈ సందర్భంగా ఆకాశాన్ని రంగురంగుల కాంతులతో అలరించిన క్రాకర్స్ షో, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఎమ్మెల్యే కడియం



శ్రీహరి మాట్లాడుతూ %-% "దసరా పండుగ అనేది చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక. మన సంస్కృతిని, సంప్రదాయాలను కాపాడుకోవడం ప్రతీ ఒక్కరి బాధ్యత" అని అన్నారు. ధర్మసాగర్ మండల కేంద్రంలో తొలిసారి ఇంత పెద్ద ఎత్తున రావణ వధ కార్యక్రమం నిర్వహించిన నిర్వాహకులను ఆయన అభినందించారు.



ఈ వేడుకలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, నిర్వాహకులు, యువకులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని దసరా సంబరాలను మరింత ఉత్సాహభరితంగా మార్చారు.

# వైభవంగా దుర్గామాత శోభాయాత్ర

**-దుర్గామాత విగ్రహం ముందు మహిళల కోలాటం.**



**బయ్యారం/అక్టోబర్ 3(జర్నలిస్ట్ వార్త):** బయ్యారం మండల కేంద్రంలోనీ, కోదండరామ దేవాలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న దుర్గాదేవిని భక్తులు శుక్రవారం సంప్రదాయంగా బద్దంగా గంగా ఒడికి సాగనంపారు.మండల కేంద్రంలో నిర్వహించిన శోభయాత్రలో ప్రత్యేక డీజే పాటలు,యువతీ యువకులు ఆటపాటలు,కోలాటాలతో ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ కృష్ణారెడ్డి,సెక్రటరీ వెంకటేశ్వరావు, మల్లయ్య, ఆలయ ఇంచార్జ్ పేద్దినేని వెంకటేశ్వరావు ,వైఎస్ రెడ్డి,తిరుపతి రావు,మాధవరావు,రాజగోపాల్ రెడ్డి,గోపి,దినేష్, వెంకటనారాయణ, కత్తి రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధి సాధించాలంటే బిజెపికే పట్టం కట్టాలి.

**-రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యాప సీతయ్య**



**బయ్యారం/అక్టోబర్3 (జర్నలిస్ట్ వార్త):** మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీ పోటీలో ముందు వరుసలో ఉంటుందని బిజెపి పార్టీ నరేంద్ర మోడీ నాయకత్వంలో సంక్షేమ పథకాలను ఆదరించి బిజెపి పార్టీ అభ్యర్థులను గెలిపిస్తారని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిల్లా ప్రభారి యాప సీతయ్య అన్నారు.మండలంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో శుక్రవారం పార్టీ మండల అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొని మాట్లాడుతూ పల్లె పల్లెకు నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరిచేందుకు ఓటర్లు ఆత్రుత పడుతున్నారని,స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీని ఆదరించి బిజెపి అభ్యర్థులను గెలిపిస్తారని, ధీమా వ్యక్తం చేశారు.భారతదేశంలో ఉజ్వల గ్యాస్ పంపిణీ,ప్రధానమంత్రి కిసాన్ యోజన పథకం,ముద్ర లోన్లు అనేక సంక్షేమ పథకాలు కార్యక్రమాలను అమలు చేస్తుందని అన్నారు.మండలంలో 12 ఎంపీటీసీలు,ఒక జడ్పిటిసి,29 గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థులు, ఇతర వార్డు మెంబర్లను బిజెపి పార్టీ నుండి అభ్యర్థులు పోటీలో పాల్గొంటారని ప్రజల ఆదరించి,ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరిచే విధంగా గ్రామస్థాయిలో అందరూ నడుము కట్టి దేశ సమైక్యత కోసం నడుం బిగించవలసిన సమయం ఆసన్నమైందని అన్నారు. గ్రామ పంచాయతీ స్థానిక సంస్థల సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్రం నిధులు మంజూరు చేయడం జరుగుతుందని రాష్ట్ర నిధులు ఒక పైసా కూడా నిధులు విడుదల చేయదని గుర్తు చేశారు.రాష్టానికి నిధులు ఇచ్చే పార్టీని ఆదరించాలని మండల ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్,నాగరాజు,ఊకె రాంమూర్తి,కోశాధికారి క్రాంతి కుమార్,రాసాల నరేష్,వన్నం రామారావు,రేఖ ఉప్పలయ్య,కురియాల చంద్రయ్య,అడపు జై,నరేష్,దిడ్డి వీరబాబు,జెర్రిపోతుల శ్రీనివాస్,గాంధీ,తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ పార్టీ అభ్యర్థులను గెలిపించండి

**-సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ జిల్లా కార్యదర్శి.గౌని ఐలయ్య.**



**బయ్యారం/అక్టోబర్ 3 (జర్నలిస్ట్ వార్త):** సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గౌని ఐలయ్య ప్రజలను కోరారు. శుక్రవారం సుద్ధరేవులో కామ్రేడ్ పూనెం చిన్న లింగన్న అధ్యక్షతన జరిగిన జరిగిన ఎన్నికల జనరల్ బాడీ లో వారు పాల్గొని మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో దోపిడివర్గ, అవకాశవాద రాజకీయ పార్టీలను ఓడించి చిత్తశుద్ధి కలిగిన ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్న పార్టీ సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ పార్టీ అని, ప్రజలను ప్రలోవబెట్టి ఓట్లను దండుకొని ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిన వాళ్లు నేడు ఓట్ల కోసం ప్రజలను మోసం చేసే హామీలతో ముందుకు వస్తున్నారని,వాటిని ఎట్టి పరిస్థితుల్లో ప్రజలు నమ్మి మోసపోవద్దని అన్నారు.ఎన్నో త్యాగాలు చేసి ఆదివాసి పేద ప్రజలకు లక్షలాది ఎకరాలు భూములు సాధించి పెడితే, ఆ భూములను గుంజుకొని బ్రతుకు లేకుండా చేసిన పార్టీ ఒకవైపు, ఆరు గ్యారంటీలో హామీలు ఇచ్చి అమలు చేయకుండా మోసం చేసిన పార్టీ మరోవైపు ఓట్ల కోసం వస్తున్నాయని వారు చెప్పే మాటలు నమ్మి మరొకసారి మోసపోవద్దని వారు అన్నారు.మోసం చేసి ఓట్లను దండుకోవడమే తప్ప,పదవులు పొందటమే తప్ప పేద ప్రజల కష్టాలను ఏనాడు పట్టించుకోలేదని వారు విమర్శించారు.నిస్వార్థంగా,ప్రజల గొంతు గా ఉన్న న్యూ డెమొక్రసీ పార్టీ అభ్యర్థులను గెలిపించి,ఈ ప్రాంతంలో ఉన్న సమస్యల పరిష్కారంలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని, వారిని గెలిపించుటకు అమూల్యమైన ఓటు వేసి గెలిపించి,మీయొక్క ఓటును సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు.ఈ జనరల్ బాడీ కార్యక్రమంలో జిల్లా నాయకులు బండారి ఐలయ్య, నందగిరి వెంకటేశ్వర్లు, మోకాళ్ళ మురళీకృష్ణ, డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ సూర్యం లు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఊకె పద్మ, యాకన్న, పూనెం భిక్షం,తుడుం వీరభద్రం, తోకల వెంకన్న, నేతకాని రాకేష్,చింతా వెంకన్న, స్వర్ణపాక రాంబాబు, తొగరు కొమరయ్య,గంగారం బిక్షం, బానోత్ నరసింహ, మేకపోతుల నాగేశ్వరరావు, ఏపూరి వీరభద్రం, భగవాన్, గుండెబోయిన లింగమల్లు, దొడ్డి తిరుమలేష్, దేవి రెడ్డి, రామచంద్రుల మురళి, చందు వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ వన్ ఉద్యోగం సాధించిన గోపిశెట్టి సుష్మితకు ఘనంగా సన్మానం..



**తల్లాడ/అక్టోబర్3(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గ్రూపు 1 ఉద్యోగం సంపాదించిన గోపిశెట్టి సుస్మితను ఆర్యవైశ్య ప్రముఖులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నంబూరు మోహన్ రావు, తల్లాడ మాజీ సర్పంచ్ గుర్రం శేషగిరిరావు మాట్లాడుతూ మండలంలో గ్రూప్ వన్ లో పట్టుదలతో చదివి గౌరవప్రదమైన ఉద్యోగాన్ని సంపాదించి ఊరుకు, చదువుకునే పిల్లలకు తల్లిదండ్రులకు మంచి పేరు సంపాదించి, ఆదర్శప్రాయంగా నిలిచిన గోపిశెట్టి సుస్మితకు ధన్యవాదములు తెలియజేస్తున్నాము అన్నారు. అనంతరం సుస్మిత తల్లిదండ్రులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి దంపతులకు వారు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు జవ్వాజి నరసింహారావు, ధారా విష్ణు మోహన్ రావు, వేమిశెట్టి వెంకటేశ్వరరావు, జవ్వాజి నగేష్, అనుమోలు సర్వేశ్వరరావు, సతీష్, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# రాయిగూడెంలో 510వ సరస్వతి యజ్ఞం



**హనుమకొండ బ్యూరో/ అక్టోబర్3(జర్నలిస్ట్ వార్త):** ధర్మసాగర్ మండలం రాయిగూడెంలోని శ్రీ సరస్వతి మాత దేవాలయంలో అక్టోబర్ 5వ తేదీ ఆదివారం నాడు 510వ సరస్వతి యజ్ఞం నిర్వాహకులు రామగిరి సోమలింగం ఆచార్యులు సోమలక్ష్మి లు ఘనంగా జరుగుతుందని తెలిపారు.

**బ్రహ్మశ్రీ ఆశీస్సులతో**

సరస్వతి ఉపాసకులు, సరస్వతి క్షేత్ర నిర్మాత బ్రహ్మశ్రీ అష్టకాల నరసింహ రామశర్మ ఆశీస్సులతో ఈ యజ్ఞం జరుగనుంది. గత 33 ఏళ్లుగా నెలకొక యజ్ఞం చొప్పున ఇప్పటివరకు 509 యజ్ఞములు విజయవంతంగా పూర్తి చేసిన విషయం తెలిసిందే. కాశి, రామేశ్వరం, బాసర, నైమిషారణ్యం, కామాఖ్య, తిరుపతి, గోకర్ణం, అరుణాచలం, కాంచీపురం, కాశ్మీర్‌తో పాటు శ్రీలంక దేశంలో కూడా ఈ యజ్ఞాలు జరిగాయి.

**అధ్యక్షత %-% విద్యా మనోహర శర్మ**

ఈ దివ్యయజ్ఞానికి బ్రహ్మశ్రీ అష్టకాల విద్యా మనోహర శర్మ గారు అధ్యక్షత వహించనున్నారు. యజ్ఞకర్తలుగా జనగామ జిల్లా తరిగొప్పుల గ్రామానికి చెందిన జిడిగం



అరుణకృష్ణమూర్తి దంపతులు వ్యవహరిస్తున్నారు.

**భక్తులందరికీ ఆహ్వానం**

హైదరాబాద్%-%వరంగల్ జాతీయ రహదారి లో చిన్నపెండ్యాల నుండి తరిగొప్పుల దారిలో 7 కిలోమీటర్లు ప్రయాణిస్తే రాయిగూడెం చేరుకోవచ్చని నిర్వాహకులు తెలిపారు.ఈ యజ్ఞంలో విద్యార్థులు, భక్తులు, సాంస్కృతికాభిమానులు పాల్గొని సరస్వతి మాత అనుగ్రహం పొందాలని కోరారు.

## సీనియర్ తెలుగుదేశం నాయకులు గండేపల్లి నరసింహారావు పార్థివదేహానికి నివాళులుఅర్పించిన వాసిరెడ్డి రామనాథం



**మధిర/అక్టోబర్3(జర్నలిస్ట్ వార్త):** మున్సిపల్ పరిధి లోని 13వ వార్డు సీనియర్ నాయకులు గండేపల్లి నరసింహారావు అనారోగ్యం తో మృతి చెందగా తెలుగుదేశం ఖమ్మంజిల్లా పార్లమెంటరీ నియజకవర్గ కమిటీ కన్వీనర్ వాసిరెడ్డి రామనాథం, నరసింహారావు పార్దివ దేహానికి తెలుగుదేశం జెండా కప్పి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించీ వారి కుటుంబానికి ప్రగడ సానుభూతి తెలిపారు. వారితో పాటు టీడీపీ టౌన్ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు,తెలుగుదేశం నాయకులు రావి కోటేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ వంకాయలపాటి బాబు ,టౌన్ సెక్రటరీ చట్టు వెంకటేశ్వర్లు,పాశం రామనాథం,మహిళా నాయకురాలు అంగడాల పార్వతీ 13వ వార్డు నాయకులు కొమ్మూరి నాగార్జున పాల్గొన్నారు.

# మద్యం విక్రయాలకు దసరా కిక్కు

### పండగతో భారీగా అమ్మకాలు

**హైదరాబాద్, అక్టోబర్ 3 జర్నలిస్ట్ వార్త:** తెలంగాణలో మద్యం విక్రయాలు భారీగా పెరిగాయి. దసరా కిక్కు ఇచ్చింది. అక్టోబర్ 2న దసరా రావడంతో ముందస్తుగానే 30, 1 తేదీల్లో భారగా మద్యం విక్రాయలు జరిగాయి. ఈ ఏడాది సెప్టెంబరులోనే రూ.3,046 కోట్ల మేర మద్యం అమ్మకాలు జరిగాయని ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఈ ఏడాది సెప్టెంబరు 29న రూ.278 కోట్లు, 30న రూ.333 కోట్లు, అక్టోబర్ 1న రూ.86.23 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. గతేడాదితో పోలిస్తే ఈ 3 రోజుల్లోనే 60 నుంచి 80శాతం వరకు అమ్మకాలు పెరిగాయి. ఈ ఏడాది ఇప్పటి వరకు.. రాష్ట్ర వ్యాప్తంగా 29.92 లక్షల కేసుల లిక్కర్, 36.46 లక్షల కేసుల బీర్లు విక్రయించారు. గతేడాదితో పోలిస్తే 7శాతానికిపైగా మద్యం విక్రయాలు పెరిగాయి. మద్యం సేల్స్ పెరగడంతో ఎక్సైజ్ శాఖకు రాబడి పెరిగింది.

# ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ.15వేల ఆర్థిక సాయం

### విజయవాడ సింగ్ నగర్‌లో నేడు సిఎం చంద్రబాబుశ్రీకారం

### అమరావతిలో ఇక భూ సేకరణ ద్వారా భూముల సమీకరణ

### జలవనరుల శాఖ పనులకు కేబినేట్ గ్రీన్ సిగ్నల్



అమరావతి,**అక్టోబర్ 3 జర్నలిస్ట్ వార్త:** ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ.15వేల ఆర్థిక సాయం అందించే పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం లాంఛనంగా ప్రారంభించనున్నారు. విజయవాడ సింగ్ నగర్‌లోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో ఈ పథకాన్ని సీఎం ప్రారంభిస్తారు. ఈ మేరకు పథకం ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశమై 20 అజెండా అంశాలపై చర్చించింది. ల్యాండ్ ఇన్సెంటివ్ ఫర్ టెక్నికల్ హబ్స్ (లిఫ్ట్) పాలసీ 2024-29 అనుబంధ ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. జలవనరుల శాఖకు సంబంధించి వివిధ పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కారవాన్ పర్యాటకానికి, అమృత్ పథకం 2.0 పనులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాజధాని అమరావతికి భూసేకరణ విషయంలో కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ల్యాండ్ పూలింగ్ ద్వారా ఇవ్వని భూములను భూసేకరణ ద్వారా తీసుకునేందుకు ఆమోదం తెలిపింది. అమరావతిలో వివిధ పనుల వేగవంతానికి స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్‌పీవీ) ఏర్పాటుకు ఆమోదముద్ర వేసింది. అమరావతి సహా రాష్ట్రవ్యాప్తంగా పలు సంస్థలకు భూకేటాయింపుల ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. కుష్ఠు వ్యాధి పదం తొలగించేందుకు వీలుగా చట్టసవరణ చేయాలని నిర్ణయించింది. విద్యుత్ శాఖకు సంబంధించి పలు ప్రతిపాదనలకు, కార్మిక చట్టాల్లో పలు సవరణల ప్రతిపాదనలను మంత్రివర్గం ఆమోదించింది. అలాగే, రాజధాని నిర్మాణం లో మరో కీలక ముందడుగు పడింది.రాజధాని అమరావతి కోసం భూ సేకరణ కోసం ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఏపీ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. భూములు ఇవ్వని కొందరు రైతుల నుంచి భూసేకరణ చట్టం 2013 ద్వారా భూములు తీసుకోవాలని కేబినెట్. లో నిర్ణయం తీస్కున్నారు మేరకు ఏపీ క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.
అమరావతిలో పనుల కోసం ఎస్‌పీవీ ఏర్పాటుకు ఆమోదం లభించింది. పలు సంస్థలకు భూ కేటాయింపులు చేసేందుకు కేబినెట్ ఆమోదించింది. అలాగే, కార్మిక చట్టాల్లో పలు సవరణల ప్రతిపాదనలకు సైతం మంత్రి మండలి ఆమోదం లభించింది.

# ఎపిలో ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల

### ఫిబ్రవరి 23 నుంచి ఫస్ట్ ఇయర్, 24నుంచి సెకండ్ ఇయర్ పరీక్షలు

అమరావతి **అక్టోబర్ 3 జర్నలిస్ట్ వార్త:**




ఏపీలో ఇంటర్ పరీక్షలకు షెడ్యూల్ విడుదలైంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 23 నుంచి మార్చి 24వ తేదీ వరకు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ఈ పరీక్షలు జరుగుతాయని ఇంటర్ బోర్డు ఓ ప్రకటనలో వెల్లడించింది. ఫిబ్రవరి 23 నుంచి ప్రథమ సంవత్సరం, ఫిబ్రవరి 24 నుంచి ద్వితీయ ఇంటర్ పరీక్షలు ప్రారంభమవుతాయని పేర్కొంది. జనరల్ కోర్సులకు ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 1 నుంచి 10వ తేదీ వరకు; ఒకేషనల్ కోర్సులకు జనవరి 27 నుంచి ఫిబ్రవరి 10 వరకు రెండు సెషన్లలో ఉంటాయని తెలిపింది. ప్రాక్టికల్ పరీక్షలు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటలవరకు (ఆదివారాల్లో సహా) రెండో సెషన్ ఉంటాయని తెలిపింది. అయితే, ఇది తాత్కాలిక షెడ్యూల్ మాత్రమేనని.. పండుగల్లో సెలవుల దృష్ట్యా అవసరమైతే ఈ షెడ్యూల్‌లో కొన్ని మార్పులు ఉండే అవకాశం ఉందని ఇంటర్ బోర్డు కార్యదర్శి డా.నారాయణ భరత్ గుప్తా తెలిపారు.


-------------

# శివాజీ యూత్ ఆధ్వర్యంలో దుర్గాదేవి నిమజ్జన వేడుకలు

### -అంబరాన్నంటిన నిమజ్జన వేడుకలు,కన్నుల పండువగా శోభాయాత్ర.







**హుజురాబాద్/అక్టోబర్3 (జర్నలిస్ట్ వార్త):** హుజురాబాద్ మండలం పెద్దపాపయ్యపల్లి గ్రామంలోని శివాజీ యూత్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగే,ఈసంవత్సరం కూడా దుర్గాదేవి విగ్రహ ప్రతిష్టా చెయ్యడం జరిగింది.దుర్గాదేవి తొమ్మిది అవతారాలు శైలపుత్రి, బ్రహ్మచారిణి, చంద్రఘంట, కూష్మాండ, స్కందమాత, కాత్యాయని, కాళరాత్రి, మహాగౌరి, సిద్ధిదాత్రి. నవరాత్రి పండుగలో ఈ తొమ్మిది రూపాలను భక్తితో పూజించారు.తొమ్మిది రోజులు ఉదయం,సాయంత్రం ఘనమైన పూజలందుకున్న దుర్గాదేవికి భక్తులు ఘనంగా శుక్రవారం వీడ్కోలు పలికారు.రంగు రంగుల పూలతో ,అలంకరించిన వాహనంలో దుర్గామాతకు కన్నుల పండుగగా శోభయాత్ర నిర్వహించారు.దారి పొడవునా డప్పు చప్పుళ్లు, సాంప్రదాయ నృత్యాలు బాణసంచా వెలుగుల మధ్య వైభవంగా సాగిన దుర్గామాత నిమజ్జనంలో అడుగడుగునా దుర్గాదేవికి భక్తులు నీరాజనం పలికారు. జై భవాని జై జై భవాని.అంటూ భక్తులు,నినాదాలు మిన్నంటగా ,ప్రత్యేక డీజే చప్పుల్లతో పాటు అతివల కోలాటం,చిన్నారుల కేరింతల నడుమ దుర్గామాతను చెరువులో నిమజ్జనం చేసి గంగమ్మ ఒడికి చేర్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మహిళలు,యువకులు పాల్గొన్నారు.



## రాజరాజేశ్వరి దేవి అవతారంలో అమ్మవారు





**వర్ధన్నపేట/అక్టోబర్ 3(జర్నలిస్ట్ వార్త):** వర్ధన్నపేట మండల కేంద్రంలో దుర్గా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శుక్రవారం అమ్మవారు రాజరాజేశ్వరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. వేద పండితులు కలకోట గోపాలచారి ఆధ్వర్యంలో అర్చకులు రామాచారి, శ్రవణ్ కుమార్, ప్రశాంత్, సాయి తేజలు ప్రత్యేక హోమం నిర్వహించారు. హోమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. సాయంత్రం మహిళలు అమ్మవారికి కుంకుమార్చన చేసి లలిత సహస్ర నామ పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గా ఉత్సవ కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## బీష్మా రెడ్డి ని పరామర్శించిన మాజి మంత్రి ఎర్రబెల్లి



**రాయపర్తి/అక్టోబర్ 3(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని సన్నూర్ గ్రామానికి చెందిన కుందూరు భీష్మా రెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్నాడు.విషయం తెలుసుకున్న మాజి మంత్రి,పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు,ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆయనను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అటవీ శాఖలో ఇంటి దొంగలు

### ఐదు నెలల కాలంలో 200 అక్రమ పర్మిట్లు

### 30,000 వసూళ్లు కోసమా రూ లక్షల అక్రమ కలపకు అనుమతులు








**ఖమ్మం అక్టోబర్ 3 జర్నలిస్ట్ వార్త:**
ఖమ్మం జిల్లా అటవీ శాఖలో ఇంటి దొంగల పోరు జాతీయ స్థాయికి వెళ్ళింది కలప అక్రమ రమానాలను అడ్డుకునేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పారదర్శక చర్యలు తీసుకుంటున్న అటవీ శాఖ లో కంప్యూటర్ ఆపరేటర్ నుండి బీట్ ఆఫీసర్ రేంజర్ వరకు తన అవినీతి దందా ను అడివిశాఖ ఎత్తులకు పైఎత్తులు వేస్తూ నారు తప్పనిసరి పరిస్థితుల్లో కింది రాష్ట్రస్థాయిలో ఉద్యోగంపై చర్యలు తీసుకుంటున్నారు, నేషనల్ ట్రాన్స్పోర్ట్ పర్మిషన్ లో తప్పుడు నమోదులు అడివి ప్రాంతంలో లేదా రైతులు తమ వ్యవసాయ భూముల్లో అడవి సంపదను పెంచి వాటిని అడివిశాఖ నిబంధన నిబంధనల మేరకు అమ్మకాలు జరిపితే గతంలో రాష్ట్ర అడవి శాఖ నుండి చేతితో రాసి నా రసీదులు పుస్తకాలు ద్వారా అనుమతులు జారీ చేసే వారు అయ్యి తే అవి ఆన్లైన్లో జాతీయస్థాయిలో కనిపించడం పోవడంతో ఇతర రాష్ట్రాలకు కలప రవాణా సమయంలో గుర్తింపు సమయంగా ఉండేది ఈ క్రమంలో గత ఏడాది కింద జాతీయ అడివి శాఖలో మార్పులు చేసిన నేషనల్ ట్రాన్స్పోర్ట్ పర్మిషన్ను విధానాన్ని రూపొందించారు ఆన్లైన్లోనే చిన్న ఈదల పరిశీలించి కలప రవాణాకు అనుమతులు ఇవ్వాలని ఉంటుంది అయితే ఈ క్రమంలో గతంలో గిరిజన ప్రాంతంలోని అడవి ప్రాంతంలో మంజూరు చేసి రసీదుల వివరాలను తాజాగా ఆన్లైన్లో నమోదు చేసి నేషనల్ ట్రాన్స్పోర్ట్ పర్మిషన్ తప్పు దోవ పట్టించి అక్రమ వ్యాపారాలకు అడివి శాఖలోని కంప్యూటర్ ఆపరేటర్ నుండి బీట్ ఆఫీసర్లు రేంజర్ ఆఫీసర్ల వరకు అవినీతికి పాల్పడు తున్నారని విమర్శలు వెలుబడుతున్నాయి ఇల్లందు అడివి శాఖలో ఎంతో అనుభవం గడిచిన ఎఫ్ ఆర్ ఓ ఎన్నో నెలల క్రితం బదిలీపై ఖమ్మం ఎఫ్ ఆర్ వో గా వచ్చారు శాఖలో తనకున్న ఉన్న అనుభవాన్ని అడవి శాఖ అభివృద్ధికి కాకుండా అన్నం పెట్టే అడివి శాఖ అవినీతికి ఆలోచించేశారు ఎఫ్ఆర్వో లాగిన్ ద్వారా తుది అనుమతి జరుగుతోంది కానీ ఖమ్మం ఎఫ్ఆర్ఓ వద్ద పనిచేసే ఓ బీట్ ఆఫీసర్ ఏకంగా ఒక సొంత లాప్టాప్ ను పై స్థాయి అధికారి కనుసన్న లతో వినియోగిస్తున్నారు చింతకాని మండలంలోని ఓ రైతు పట్టా భూమి నుంచి 50 సార్లు కలప తరలించినట్లు ఆన్లైన్లో పర్మినెంట్లను మంజూరు చేశారు ఆ కల్పన ఇల్లందు ప్రాంతంలోని కలప వ్యాపారితో తరలించారు ఇలా గత ఐదు నెలల కాలంలో 200 పైగా పర్మనెంట్లు పంపిణీ జారి అయ్యా అని తెలుస్తుంది, అయితే పర్మిట్ లో మాత్రం వేప వంటి సాధారణ కలప ఉండగా రవ్వ నాతో మాత్రం విలువైన టేకు, సంద్ర, ఇతర కలప తరలించటంతో మధ్యప్రదేశ్ లోని ఓ డిపో ఖమ్మం జిల్లాలో అవినీతి డొంకతీగ లాగారు అడివి శాఖలోని అధికారుల కేవలం రూ, 3 రైలు తీసుకొని అక్రమ అనుమతులు ఇవ్వటంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి రూ, లక్షల విలువైన కలప అక్రమ రవాణా జరిగినట్లు వివరాలు వెలుగులోకి వెలుబడుతున్నాయి, ఆపై అవినీతి గత ప్రభుత్వంలో మాజీ మంత్రి అనుచరులుగా ఉన్న అడివి శాఖలో అవినీతికి పాల్పడి సెక్షన్లకు గురైన అధికారులు తమ పలుకుబడి ఉపయోగించుకొని తిరిగి ఖమ్మంలోనే పోస్టింగ్లు పొందుతూ పదే పదే అవినీతికి పాల్పడుతూ ఉన్నారు నేలకొండపల్లిలో అవినీతికి పాల్పడిన ఓ మహిళా అధికారి సస్పెండ్లు గురయ్యారు తర్వాత ఆమె కు భద్రాద్రి జిల్లాలో తిరిగి ఉద్యోగం ఇచ్చారు కానీ ఆమె పైరవీలు చేసి తిరిగి చింతకాని మండలానికి పోస్టింగ్ ఇప్పించుకున్నారు ఖమ్మం రేంజి, మధిర రేంజర్ లో కంప్యూటర్ ఆపరేటర్ నుండి బీట్ ఆఫీసర్లు వరకు కలప రకాన్ని బట్టి వసూలు చేస్తున్నారు మధిర రేంజర్ లోని ఓ కంప్యూటర్ ఆపరేటర్ పై వసూళ్ల నెలకు 50 వేలకు పై మాటే ఉన్నట్లు అడవి శాఖలో చర్చ జరిగి తుంది కాగా చింతకాని మండలంలో జరిగిన సంఘటనపై జిల్లా అడివి శాఖలో అధికారి ఒక బీచ్ ఆఫీసర్ లాప్టాప్ తో పాటు సెల్ఫోను స్వాధీనం చేసుకొని వివరాలు చేపట్టారు ,బీట్ ఆఫీసర్ సస్పెన్షన్, కలప అక్రమ రవాణాకు సంబంధించిన తప్పుడు వే బిల్లులు తయారు చేసిన చింతకాని బీట్ ఆఫీసర్ శ్రీకాంత్ను సస్పెండ్ చేస్తూ అధికారులు ఉత్తరాలు జారీ చేశారు శ్రీకాంతు ఐదు నెలలుగా నకిలీ పర్మినెంట్లు ఇచ్చి డి ఎఫ్ ఓ సిద్ధార్థ్ సింగ్ జరిపిన విచారణలో వెల్లడైంది

# రెంటికి చెడ్డ రేవడిలా

# వర్ధన్నపేట కాంగ్రెస్ పరిస్థితి

**వర్ధన్నపేట, అక్టోబర్ 3 (జర్నలిస్ట్ వార్త):** వర్ధన్నపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ స్థితిగతులు గందరగోళంగా మారాయి. ఓసీ ఓటర్లపై ఆధారపడిన కాంగ్రెస్ కి ఇప్పుడు వారు దూరమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. అదే సమయంలో బీసీ లకు న్యాయం చేస్తామని ఇచ్చిన హామీపై హైకోర్టు తీర్పు ప్రతికూలంగా వస్తే, బీసీ వర్గం కూడా దూరం కాగలదని నేతల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. కాంగ్రెస్ నుంచి ఆశించిన ఫలితాలు రాకపోవడంతో, వర్గాల వారీగా అసంతృప్తి పెరుగుతోంది. ముఖ్యంగా, ఓసీ వర్గం ఇటీవల పార్టీపై వ్యతిరేక భావాలు పెంచుకుంటున్నదని గమనించబడుతోంది. ఇక, బీసీ వర్గానికి ప్రత్యేక బిల్లుతో అవకాశాలు కల్పిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చినా, అది న్యాయస్థానంలో నిలబడకపోతే పెద్ద ఇబ్బంది ఎదుర్కోవలసి వస్తుందని అంచనాలు. ఇదే సమయంలో స్థానిక కాంగ్రెస్ నేతల మధ్య అసంతృప్తి ఉధృతంగా ఉంది. పదవులు, టికెట్ల విషయంలో సమతుల్యత లేకపోవడం, కులాధారిత అసంతృప్తి, స్థానిక సమస్యలపై సరైన స్పందన లేకపోవడం వల్ల నాయకత్వంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇక భవిష్యత్ రాజకీయ సమీకరణల్లో, ఓసీ లు, బీసీ లు రెండింటి మద్దతు కోల్పోతే కాంగ్రెస్








"రెంటికి చెడ్డ రేవడిలా" చిక్కుకుపోయే అవకాశం ఉన్నట్లు విశ్లేషకులు అంటున్నారు. ఈ నేపథ్యంలో వర్ధన్నపేటలో పార్టీకి అంతర్గత విభేదాలు, వర్గాల మధ్య నమ్మక లోపం పెద్ద సవాలుగా మారింది.

వర్ధన్నపేటలో కాంగ్రెస్ పరిస్థితి ఏ దిశలోకి మలుస్తుందో, రాబోయే నెలల్లోనే స్పష్టత రానుంది

### వర్ధన్నపేట నియోజకవర్గంలో ఓసీల అసంతృప్తి అగ్ని

వరంగల్ జిల్లా: వర్ధన్నపేట నియోజకవర్గంలో స్థానిక ఎన్నికల రిజర్వేషన్లు కొత్త వివాదాలకు తావిస్తున్నాయి. నాలుగు మండలాల్లో జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాల కేటాయింపులు కాంగ్రెస్ పార్టీకి చెడ్డపేరు తెచ్చిపెడుతున్నాయి. వర్ధన్నపేట, ఐనవోలు, హసన్‌పర్తి మండలాల్లో స్థానాలు ఎస్సీలకు, పర్వతగిరి మండలాన్ని బీసీలకు కేటాయించడంతో ఓసీలకు ఒక్క అవకాశం కూడా లేకుండా పోయింది. రెడ్డి, వెలమలతో పాటు ఓసీ వర్గాలన్నీ పూర్తిగా విస్మరించబడటంపై మండలాల వ్యాప్తంగా అసంతృప్తి రగులుతోంది. ఐనవోలు మండలంలో మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ పదవి మండలేతరుడైన బీసీకి కేటాయించడంపై స్థానిక నాయకులు మండిపడుతున్నారు. వర్ధన్నపేట మండలంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవిని ఎస్సీలకు ఇవ్వడంతో పాటు జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలను కూడా ఎస్సీలకే కేటాయించడం ఓసీలను ఆగ్రహానికి గురి చేసింది. రెడ్డి, వెలమల ఆధిపత్యం ఉన్న వర్ధన్నపేట, పర్వతగిరి, ఐనవోలు మండలాల్లో వారి మాటే గ్రామాల గెలుపోటములు నిర్ణయించేంత ప్రభావం ఉంది. అయినా వారికి ఒక్క పదవి కూడా రాకపోవడం కాంగ్రెస్ పార్టీకి పెద్ద పంచ్ అవుతుందని విశ్లేషకులు అంటున్నారు.

### ప్రభావం చూపే నాయకులు

వర్ధన్నపేట మండలం: ఎర్రబెల్లి స్వర్ణ, వరద రాజేశ్వర్‌రావు, మాజీ ఎమ్మెల్యే తక్కలపెల్లి రాజేశ్వర్‌రావు, అన్నమనేని అప్పారావు, గుజ్జు గోపాల్‌రావు, గుజ్జు సంపత్‌రెడ్డి, బీజేపీ నేత మహేందర్‌రెడ్డి. ఐనవోలు మండలం: మార్నేని రవీందర్‌రావు, అడ్వకేట్ శేఖర్‌రావు, శామ్ సుందర్‌రావు, తక్కలపెల్లి చెందర్‌రావు, ముత్తి రెడ్డి కేశవ రెడ్డి. పర్వతగిరి మండలం: ఎర్రబెల్లి దయాకర్‌రావు, బోయినపల్లి వినోద్‌కుమార్‌రావు, రామ్ మోహన్‌రావు, భాస్కర్‌రావు, అనిల్‌రావు, కుందూరి వెంకట్‌రెడ్డి. ఈ నాయకుల నిర్ణయమే గ్రామాల్లోని ఓటర్ల అభిప్రాయాన్ని మలుపుతిప్పగలదని తెలిసిన విషయమే. ఇలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ తీసుకున్న రిజర్వేషన్ నిర్ణయాలు స్థానిక ఎన్నికల్లో పార్టీకి అనుకూలమా. ప్రతికూలమా వేసి చూడవలసిందే

---

# విదేశీ విద్యార్థులపై ట్రంప్ కొరడా

## పరిమిత సంఖ్యలోనే విద్యార్థులకు అడ్మిషన్లు -యూనివర్సిటీలకు హుకూం జారీచేసిన వైట్‌హౌజ్

**వాషింగ్టన్, అక్టోబర్ 3 జర్నలిస్ట్ వార్త: :** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరో హుకూం జారీచేశారు. విదేశీ విద్యార్థుల రాకపై ఆంక్షలు లాంటి కత్తి పెట్టారు. పరిమిత సంఖ్యలోనే వారిని అనుమతించాలని యూనివర్సిటీలను ఆదేశించారు. అమెరికా ప్రభుత్వ నిధులు కావాలంటే విదేశీ విద్యార్థుల అడ్మిషన్లను పరిమితం చేయాలని వైట్ హౌజ్ విశ్వవిద్యాలయాలకు తేల్చిచెప్పింది. ఈమేరకు ప్రతిపాదించిన నిబంధనలను మెమో రూపంలో దేశంలోని ప్రధాన యూనివర్శిటీలకు పంపింది. ప్రభుత్వ నిధులు కావాలంటే విదేశీ విద్యార్థుల సంఖ్యపై పరిమితి, జాతి, లింగ ఆధారిత నియామకాలు నిలిపివేయడం, విద్యార్థుల అడ్మిషన్ సమయంలో కచ్చితంగా ప్రామాణిక పరీక్ష నిర్వహించడం వంటివి చేపడితేనే ప్రభుత్వ నిధుల కేటాయింపులో ప్రాధాన్యం లభిస్తుందని వెల్లడించింది. ఈ నిబంధనలను అంగీకరించిన విశ్వవిద్యాలయాలు ప్రభుత్వం నుంచి వచ్చే లబ్ధిని పొందవచ్చని ఆ లేఖలో వెల్లడించారు. వీటిల్లో విద్యార్థులకు ప్రభుత్వ రుణాలు, గ్రాంట్లు, కాంట్రాక్టులు, రీసెర్చి నిధులు, విదేశీ స్కాలర్స్‌కు వీసా అనుమతులు, ట్యాక్స్ కోడ్‌లో ప్రాధాన్యం వంటివి పొందవచ్చని పేర్కొంది. అమెరికాలో ఉన్నతవిద్యను పునర్ వ్యవస్థీకరించి తమ



భావజాలానికి అనుకూలం గా మార్చుకోవడానికి ట్రంప్ కార్యవర్గం చేస్తున్న మరో యత్నంగా దీనిని భావిస్తున్నారు. హార్వర్డ్ విశ్వవిద్యాలయం ప్రభుత్వంతో 500 మిలియన్ డాలర్ల డీల్ చాలా దగ్గరగా ఉందని పేర్కొన్నారు. వైట్‌హౌస్ నుంచి లేఖలు అందుకొన్న వాటిలో అమెరికాలోని ఎంఐటీ సహా ప్రముఖ విశ్వవిద్యాలయాలు మొత్తం ఉన్నాయి. ఈ క్రమంలో విదేశీ వీసాలపై వచ్చే విద్యార్థుల సంఖ్య 15 శాతానికి మించి ఉండకూడదు. ఒకే దేశం నుంచి వచ్చిన విద్యార్థుల సంఖ్య 5 శాతానికి మించకూడదు. విదేశాల నుంచి అందే నిధుల వివరాలను బహిర్గతం చేయాలి. విద్యార్థుల అడ్మిషన్, ఫైనాన్షియల్ ఎయిడ్ సమయంలో లింగ, జాతి, జాతీయత, రాజకీయ భావజాలం, జెండర్ ఐడెంటిటీ, లైంగిక ఆకర్షణ, మతపరమైన అంశాలు పరిగణనలోకి తీసుకోకూడదు. అండర్ గ్రాడ్యుయేట్ దరఖాస్తుదారులు కచ్చితంగా ప్రామాణిక పరీక్షను పూర్తిచేయాల్సిందే.

విద్యా స్వేచ్ఛను కాపాడే విధానాలు అమలుచేయాలి. సంప్రదాయవాద ఆలోచన సరళిని ఇబ్బందిపెట్టే, దాడులకు పాల్పడే యూనిట్స్‌ను తొలగించడం వంటివి ఉన్నాయి. విద్యాలయాలను ఇబ్బందిపెట్టేలా రాజకీయ ప్రదర్శనలు, విద్యార్థులను లేదా గ్రూపులను వేధించకుండా చర్యలు చేపట్టాలి. ఉద్యోగులు అధికారిక విధుల సమయంలో రాజకీయ ప్రసంగాలు, చర్యలకు దూరంగా ఉండాలి. బాత్‌రూమ్‌లు, లాకర్ రూమ్‌లు లింగ ఆధారంగా వేర్వేరుగా ఉండాలి. హార్డ్‌సైన్స్ విద్యను అభ్యసించే విద్యార్థులకు ఉచిత ట్యూషన్ ఫీజ్, ప్రోత్సాహకం కింద 2 మిలియన్ డాలర్లు మించి ఇవ్వాలని ప్రతిపాదించారు.

ఈ నిబంధనలు ఏమేరకు అమలుచేస్తున్నారనే అంశాన్ని జస్టిస్ డిపార్ట్‌మెంట్ ప్రిన్సిపల్స్‌ను సమీక్షించి తెలుసుకొంటుంది. వీటిని ఉల్లంఘిస్తే ప్రభుత్వ లబ్ధిని రెండేళ్లపాటు ఆపేస్తారు.

-----------------

# ఇక వెంటనే చెక్ క్లియరెన్స్

## ఆర్‌బిఐ సూచనలతో బ్యాంకుల అమలు

## నేటి నుంచే అమల్లోకి కొత్త విధానం

ముంబై, **అక్టోబర్ 3 జర్నలిస్ట్ వార్త:**




చెక్కు వినియోగదారుకలు ఆర్‌బిఐ శుభవార్త చెప్పింది. సాంకేతికత అందుబాటులోకి వచ్చాక బ్యాంకింగ్ వ్యవస్థలో ఎన్నో మార్పులొచ్చాయి. ఈ క్రమంలో చెక్‌ల క్లియరెన్స్‌ను కూడా గంటల్లో పరిష్కరించే వ్యవస్థ అందుబాటులోకి వచ్చింది. శనివారం నుంచి ఇక చెక్ క్లియరెన్సులు వెంటలనే అమలవుతాయి. ఏదైనా చెక్కు క్లియర్ అవ్వాలంటే ప్రస్తుతం రెండ్రోజుల సమయం పడుతోంది. ఇకపై ఈ సమయం గణనీయంగా తగ్గనుంది. అక్టోబర్ 4 నుంచి కొన్ని గంటల్లోనే చెక్కు క్లియర్ కానుంది. ఆర్‌బీఐ ఆదేశాల మేరకు బ్యాంకులు శనివారం నుంచి దీన్ని అమలు చేయనున్నాయి. చెక్కులు క్లియర్ చేయడానికి అయ్యే సమయాన్ని గంటల వ్యవధిలోకి తగ్గించేందుకు ఆర్‌బీఐ కంటిన్యూస్ క్లియరింగ్ వ్యవస్థను తీసుకొచ్చింది. దీంతో చెక్కు సమర్పించిన గంటల వ్యవధిలోనే క్లియర్ అవుతుంది. ఈ విధానంలో వ్యాపార వేళల్లో చెక్కుల స్కానింగ్, సమర్పణ, క్లియరింగ్ అనేవి నిరంతరాయంగా సాగుతాయి. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 వరకు చెక్కులు సమర్పించవచ్చు. సాయంత్రం 7 గంటల్లోపు క్లియర్ అవుతాయి. అంటే చెక్కు ఉదయం డిపాజిట్ చేస్తే అదే రోజు సాయంత్రానికల్లా నగదు మీ బ్యాంకు ఖాతాలో జమ అయిపోతుంది. సంబంధిత చెక్కును ఆమోదించడమో, తిరస్కరించడమో ఏదైనా సరే సాయంత్రం ఏడుకల్లా జరిగిపోవాలని బ్యాంకులను ఆర్‌బీఐ ఆదేశించింది. మొత్తం రెండు దశల్లో ఈ వ్యవస్థ అందుబాటులోకి రానుంది. ఫేజ్-1లో భాగంగా సాయంత్రం 7 గంటల్లోపు గడువు నిర్దేశిరచగా.. ఫేజ్-2లో కేవలం మూడు గంటల్లోనే చెక్కు క్లియర్ చేయాల్సి ఉంటుంది. 2026 జనవరి 3 నుంచి రెండో దశ ప్రారంభమవుతుంది. అంటే బ్యాంకు పనివేళల్లో ఎప్పుడు చెక్కు సమర్పించినా మూడు గంటల వ్యవధిలోనే బ్యాంకు ఖాతాలో నగదు జమవుతుంది. అంటే ఉదయం 10 గంటలకు చెక్కు సమర్పిస్తే మధ్యాహ్నం ఒంటిగంటకల్లా దాన్ని బ్యాంకులు క్లియర్ చేయాల్సి ఉంటుందన్నమాట. దీనికోసం మునుపటిలా రోజులతరబడి వేచి చూడాల్సిన అవసరం తప్పుతుంది.

# పటిష్టంగా భారత్ ఆర్థిక వ్యవస్థ

## ఎలాంటి ఒడిదుడుకులనైనా ఎదుర్కొనే సత్తా -కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ, అక్టోబర్ 3 జర్నలిస్ట్ వార్త:** ప్రపంచ ఆర్థిక వ్యవస్థ నిర్మాణాత్మక మార్పును చూస్తోందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. హఠాత్తుగా వచ్చిపడే షాక్‌లను స్వీకరిస్తున్న భారత సామర్థ్యం బలంగా ఉందన్నారు. ఎలాంటి ఒడిదుడుకులనైనా ఎదుర్కొనే సత్తా మనకు ఉందన్నారు. శుక్రవారం దిల్లీలో కౌటిల్య ఎకనామిక్ కాన్క్లేవ్ 2025లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్థిక, ఇంధన అసమతుల్యతను ఎదుర్కోవడం కూడా దేశాల ముందున్న కర్తవ్యం అని పేర్కొన్నారు. 'భౌగోళిక రాజకీయ సంఘర్షణలు తీవ్రమవుతున్నాయి. ఆంక్షలు, సుంకాలు, విభేదాలు ప్రపంచ సరఫరా గొలుసులను దెబ్బ తీస్తున్నాయి. ఇవి భారత్‌కు కూడా దెబ్బే. కానీ, వీటన్నింటినీ బలంగా ఎదుర్కొనే సామర్థ్యం మనకు ఉందని నిర్మల అన్నారు. మన ఆర్థిక పరపతి కూడా అభివృద్ధి చెందుతోంది. యుద్ధాలు, వ్యూహాత్మక పోటీలు, సంఘర్షణ సరిహద్దులను తిరిగి రాస్తున్నాయి. గతంలో బలమైన సంబంధాలు పరీక్షలు ఎదుర్కొంటున్నాయి, కొత్త



సంకీర్ణాలు ఉద్భవిస్తున్నాయి. అయితే, మనం ఎదుర్కొంటున్నది తాత్కాలిక అంతరాయం మాత్రమే కాదు.. నిర్మాణాత్మక మార్పులు' అని ఆమె అన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ నిలకడగా ఉందని, స్థిరంగా వృద్ధి చెందుతూనే ఉందని నిర్మలా సీతారామన్ తెలిపారు. యాదృచ్ఛికంగా భారత్ ఈ స్థాయికి రాలేదని, అనేక శక్తిమంతమైన సంస్కరణల ద్వారా వచ్చిందన్నారు. ఇందుకు అనేక విధాలుగా కసరత్తు చేసిందన్నారు. భారత్ ఆర్థిక పురోగతి కారణంగానే గట్టిగా నిలబడగలుగుతోందన్నారు.

# సిబిఐ విచారణకు తిరస్కరణ

## కరూర్ తొక్కిసలాట ఘటన -సిట్ విచారణకు హైకోర్టు ఆదేశం



చెన్నై, **అక్టోబర్ 3 జర్నలిస్ట్ వార్త:**

తమిళనాడులోని కరూర్‌లో తొక్కిసలాట జరిగి 41 మంది మృతి చెందిన విషయం సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. ఈ తొక్కిసలాట ఘటనపై సీబీఐ విచారణ చేపట్టాలని మద్రాస్ హైకోర్టులో టీవీకే పిటిషన్ దాఖలు చేసింది. అయితే, ఈ పిటిషన్‌పై మద్రాస్ హైకోర్టు మదురై బెంచ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. విచారణ ప్రారంభ దశలోనే సీబీఐ దర్యాప్తు కోరడం సరికాదని కోర్టు వ్యాఖ్యానించింది. న్యాయస్థానాలను రాజకీయ వేదికలుగా మార్చకూడదని హెచ్చరించింది. ప్రభుత్వాలతో పాటు ప్రజలకూ అవగాహన, బాధ్యత ఉండాలని సూచించింది. ముఖ్యంగా ఇలాంటి పెద్ద సమావేశాలకు హాజరుకావడానికి ముందుగా ఆలోచించి, జాగ్రత్తలు తీసుకోవాలని కోర్టు స్పష్టం చేసింది. రూర్ ఘటనపై ఇప్పటికే విచారణ ప్రారంభమైందని, అవసరమైతే తదుపరి దశలో సరైన చర్యలు తీసుకోవచ్చని కోర్టు అభిప్రాయపడింది. ప్రజల ప్రాణాలకు భంగం కలిగించే సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు ముందస్తు చర్యలు తీసుకోవాలని కూడా హైకోర్టు ఆదేశించింది. అలాగే ఘటనపై సిట్ విచారణకు ఆదేశించింది.